పార్టీ గెలుపునకు కృషి చేయాలి: మంత్రి జూపల్లి

సమావేశంలో మాట్లాడుతున్నమ ంత్రిజూ పల్లి కృష్ణారావు

ఉండవెల్లి, ఫిబ్రవరి 19: మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని ఫంక్షన్ హాల్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిం చారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఢిల్లీ ప్రభుత్వ అధికార ప్రతినిధి మల్లురవి, జెడ్పీచైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు మేగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, చిన్నారెడ్డి, మంద జగన్నాథం పాల్గొన్నారు.

శివాజీ శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే

శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని వేదనగర్‌లో ఛత్రపతిశివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శోభాయాత్రను మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్‌తో కలిసి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, శ్రీమన్నారాయణ నాయకులు మధు, ప్రవీణ్, పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జోగుళాంబ గద్వాల అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్

ప్రజావాణిలోద రఖాస్తులనుస్వీకరిస్తున్నఅద నపుకలె క్టర్

గద్వాల, ఫిబ్రవరి 19 : ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వారితో వివిధ సమస్యలపై ఫిర్యాదులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసరా పింఛన్లు 3, ఉపాధి కల్పన 8, భూ, ఇతర సమస్యలకు సంబంధించి 29 దరఖాస్తులు వచ్చాయని మొత్తం ప్రజావాణికి 40 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. అధికారులు మీ పరిధిలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని మీ పరిధిలో లేని వాటికి తగిన సూచనలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. మీ పరిధిలో పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకరావాలన్నారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చీడపీడలపై అవగాహన

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 19 : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఏవో మల్లయ్య , ఏఈవోలు రైతులు సాగుచేసిన పంటల చీడపీడలపై అవగాహన , క్షేత సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని 6,945 ఎకరాల్లో యాసంగి పంట లు సాగుచేశారని, ప్రస్తుతం పంటలు 40-45 రోజుల దశలో ఉన్నాయని, ఇప్పుడు వరిలో కాండంతొలుచు పురుగు, జింకు లోపం, ఎండు తెగుళ్లను అక్కడక్కడ గుర్తించినట్లు జరిగిందన్నారు. వాటికి నివారణ చర్యలను రైతులకు వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు బారాజు, మాదవి, మహేశ్, పాండు, వంశీ, రమేశ్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాత్రలు పంపిణీ

పాన్‌గల్, ఫిబ్రవరి 19 : కేతేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఐరన్‌ఫోలిక్, విటమిన్-సీ మాత్రలు డాక్టర్ హరీశ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమంలో భాగంగా 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రక్తహీనత కలిగిన వారికి ఐరన్‌ఫోలిక్, విటమిన్ మాత్రలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉమ, స్వప్న, రాంచందర్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

జేసీబీలు, ట్రాక్టర్ల పట్టివేత

గట్టు, ఫిబ్రవరి 19 : ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తవ్వుతున్న గట్టు, తప్పెట్లమొర్సులకు చెందిన రెండు జేసీబీలు, రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. వీటిని మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించినట్లు వారు తెలిపారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

ఎన్ఎస్ఎస్‌విదా ర్థులకుప్రశంసాపత్రాలుఅం దజేస్తున్న ఎంపీపీ గుంతమౌనిక

కొత్తకోట, ఫిబ్రవరి 19 : ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు ఏడురోజులపాటు మండలంలోని కనిమెట్ట గ్రామంలో సేవలందించారు. చివరి రోజు సోమవారం ఎంపీపీ గుంతమౌనిక వారికి ప్రశంసాపత్రాలను అందజేసి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే సేవా భావం కలిగి ఉండాలని, సమాజ శ్రేయస్సుకు తోడ్పేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రజలకు పరిశుభ్రత, మూఢ నమ్మకం, మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి బేబీరాణి, గుంతమల్లేశ్, పరమేశ్, పరశురాములు, మన్యంకొండ, శివయాదవ్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సేవలు మరువలేం..

ఎంపీడీవోను సన్మానిస్తున్న జీపీ సిబ్బంది, మాజీ సర్పంచులు

వీపనగండ్ల, ఫిబ్రవరి 19 : పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలను సమన్వయపరుస్తూ.. ఎంపీడీవో కతలప్ప తనదైన శైలిలో మండల అభివృద్ధికి సేవలందించారని ఎంపీపీ కమలేశ్వర్‌రావు పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో కతలప్పకు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తాసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఏవో ఢాకేశ్వర్‌గౌడ్, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్, మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, అంజయ్య, రామేశ్వర్‌రావు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3నుంచి పల్స్ పోలియో

- ఇంటర్, పది పరీక్షలకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- ప్రజావాణికి హాజరుకాని అధికారులకు షోకాజ్ నోటీసులు

వనపర్తి, ఫిబ్రవరి 19 : మార్చి 3 నుంచి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో పల్స్ పోలియో నిర్వహణపై సోమవారం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదేండ్ల లోపు చిన్నారులందరికీ చుక్కల మందు విధిగా వేయాలని సూచించారు. 3వ తేదీన పోలియో చుక్కలు వేయించుకోకుంటే, 4, 5 తేదీల్లో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన వారిని గుర్తించి పోలియో చుక్కలు వేయాలన్నారు. వైద్యారోగ్యశాఖతోపాటు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మున్సిపాలిటీ , పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి వందశాతం వ్యాక్సినేషన్ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పల్స్ పోలియోపై టామ్ టామ్ వేయించాలని సూచించారు. అనంతరం పల్స్ పోలియో వివరాలను కలెక్టర్‌కు డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ వివరిస్తూ జిల్లాలో 54,030మంది ఐదేండ్ల లోపు పిల్లలను గుర్తించామని, వీరందరికి సరిపడా పోలియో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో వసతులు కల్పించాలి

ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇంటర్, మార్చి 18నుంచి పదో తగరతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని అందుకు తగ్గట్లు వసతులను ఏర్పాటు చేసుకొని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పదోతరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఆయా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందకు లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సరిపడా బెంచీలు, సీసీ కెమెరాలు, తాగునీరు, లైట్లు ఏర్పాటు, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా చేయించుకోవడం, ప్రథమ చికిత్స వంటి అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. నిబంధనల మేరకు ప్రశ్నాపత్రాల తరలింపు, సీసీ కెమెరా ఎదుట మాత్రమే ప్రశ్నాపత్రాలు తెరవడం వంటి జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షల సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షకు జిల్లాలో ఫస్టియర్ నుంచి 6,576 మంది, సెకండియర్ నుంచి 5,881మంది విద్యార్థులు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా 25పరీక్షాకేంద్రాలు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మార్చి 18 నుంచి ప్రారంభంకానున్న పదోతరగతి పరీక్షలకు 6,906మంది రెగ్యులర్, 63మంది ప్రైవేట్ విద్యార్థులు హాజరుకానున్నారు. వీటి కోసం 35పరీక్షా కేంద్రాలు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు తెలిపారు. వేసవికాలంలో పరీక్షలు జరుగుతున్నందున తాగునీరు, ప్రథమ చికిత్సలో సరిపడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

ప్రజావాణికి విధిగా హాజరుకావాలి

ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలకు మార్గం చూపించాలన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్‌తో కలిసి కలెక్టర్ బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన 51 అర్జీలను వెంటనే ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణికి హాజరుకాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఈనెల 22న సురవరం ప్రతాప్‌రెడ్డి టౌన్‌హాల్‌లో పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, ఆయా జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో వివిధ శాఖలఅధి కారులతో మాట్లాడుతున్న వనపర్తికలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

గద్వాల, ఫిబ్రవరి 19 : ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, పేర్ల తొలగింపులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం వీసీ ద్వారా కలెక్టర్లు,రిటర్నింగ్ అధికారులతో సీఈవో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫారం-6,7,8 దరఖాస్తులను రోజువారీగా పరిశీలిస్తూ వెంటనే పరిష్కరించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా 18ఏండ్లు నిండిన యువత తప్పని సరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీసీ ముగిసిన అనంతరం కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ ముఖ్యంగా 18 ఏండ్లు నిండిన యువత ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు,కళాశాలలు వద్ద స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్, ఆర్డీవో చంద్రకళ అధికారులు రమేశ్, లక్ష్మణ్, నరేశ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

వనపర్తి, ఫిబ్రవరి 19 : ఏప్రిల్ 1 వతేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువత తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. కలెక్టరేట్‌లోని వీసీ ద్వారా హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్ట్రోరల్ అధికారి వికాస్‌రాజ్ సోమవారం కలెక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలకు తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం వీసీలో కలెక్టర్ మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రచురించి అన్ని పోలింగ్ స్టేషన్లు,రాజకీయ పార్టీలకు పంపించినట్లు తెలిపారు. జిల్లాలో తుది ఓటరు జాబితా విడుదల చేసిన తరువాత ఇప్పటి వరకు 4,431 దరఖాస్తులు వచ్చాయని ఇందులో ఫారం 6,7,8 ఉన్నట్లు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్, ఆర్డీవో పద్మావతి, తాసీల్దార్లు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న జోగుళాంబకలె క్టర్ సంతోష్

గ్రీవెన్స్‌డేకు 10 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 10 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆమె మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భార్యాభర్తల ఫిర్యాదులు 2, భూతగాదాలు 7, మరో కేసు మొత్తం 10 ఫిర్యాదులు అందాయని ఆమె చెప్పారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పరి శ్రీనివాస్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి మూడు తులాల బంగారు నగలు, రూ.4.5లక్షల నగదు అపహరించినట్లు సోమవారం బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడి కథనం ప్రకారం శ్రీనివాస్ మిర్చి వ్యాపారం చేసేవాడు. ఈ క్రమంలో ఆదివారం మిర్చి విక్రయించడానికి ఇంటికి తాళం వేసి గుంటూరుకు వెళ్లి సోమవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లో వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించి గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేస్తున్నారు.

జెడ్పీ సీఈవోకు సన్మానం

జెడ్పీసీ ఈవో యాదయ్యనుస న్మానిస్తున్న ఉద్యోగులు

వనపర్తి, ఫిబ్రవరి 19 : జిల్లాకు బదిలీపై వచ్చిన జెడ్పీ సీఈవో యాదయ్యను సోమవారం జెడ్పీ చాంబర్‌లో జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హనుమంతు, సభ్యులు మక్బూల్ పాషా, మనోతేజ, కైసర్, వేణుగోపాల్, మాసయ్య, అనిల్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అయిజ, ఫిబ్రవరి 19: మండలంలోని ఉత్తనూర్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఉత్తనూర్, సంకాపురం, ఈడిగోనిపల్లి, భూంపురం గ్రామాలకు మంగళవారం ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ గోవిందు, ఏఈ నరేంద్ర తెలిపారు. సబ్‌స్టేషన్‌లో విద్యుత్ పరికరాల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, ఆయా గ్రామాల రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

రాజోళి మండలంలో..

రాజోళి, ఫిబ్రవరి 19: మండలంలోని పెద్ద తాండ్రపాడులో ఉన్న 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పరిధిలోని పెద్దతాండ్రపాడు, తుమ్మిళ్ల, మండ్లదిన్నె, అశోక్‌నగర్‌లో ఉదయం 8గంటనుంచి 10గంటల వరకు అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకారించాలని అధికారులు కోరారు.

తూకాల్లో మోసాలు ఉండొద్దు

కొత్తకోట, ఫిబ్రవరి19 : జిల్లాలో మటన్, చికెన్, చేపల మార్కెట్, కిరాణ షాపు వ్యాపారాలు చేసేవారు తూకంలో మోసం చేయవద్దని జిల్లా తూనికల, కొలతల అధికారి సత్యనారాయణ వ్యాపారస్తులకు సూచించారు. సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలోని చేపల, మటన్ మార్కెట్‌లో ఆఫీస్ సబార్డినేట్ శేషయ్యతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు వాడుతున్న తూకాలు, బాట్లను సరిచూసి ముద్రలు లేని వాటికి ముద్రలు వేశారు. ముద్ర లేకుండా ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాంటపై రూ.2వేలు జరిమానా విధించారు. అదే విధంగా అక్కడ కొనుగోలు చేస్తున్న కొనుగోలుదారుడి నుంచి మటన్, చేపలను తీసుకొని తూకం వేసి చూశారు.

తిప్పారెడ్డి నోటరీ గడువు పెంపు

ఆత్మకూరు, ఫిబ్రవరి 19: ఆత్మకూరు ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ బార్ అసోషియేషన్ అధ్యక్షుడు వై.తిప్పారెడ్డి నోటరీ రెన్యువల్ గడువు పొడిగించారు. ఇప్పటికే గడువు ముగిసిన పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 81 ద్వారా మళ్లీ ఐదేండ్ల పాటు నోటరీ గడువు పెంచుతున్నట్లు ఆదేశాలు జారీచేశారు. ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో కేవలం తిప్పారెడ్డికి మాత్రమే నోటరీ గడువు పెంపు అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు స్పష్టంచేశారు. న్యాయవాద వృత్తికి ఆయన చేసిన సేవలకు గానూ 1988 నుంచి ఇప్పటి వరకు నిరంతరంగా నోటరీ గడువు పొడిగించబడుతున్న ఏకైక న్యాయవాది తిప్పారెడ్డి అని ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కల నారాయణగౌడ్ ప్రశంసించారు.

వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

అయిజ, ఫిబ్రవరి 19: పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర శివరామాంజనేయ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు సర్వేశ్వరాచారి పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. 28న సుప్రభాత సేవ, స్వస్తి పారాయణం, మూలవిరాట్‌కు అభిషేకం, కలశస్థాపన, హోమం, ధ్వజరోహణం, 29న ఉదయం 11గంటలకు గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవమూర్తుల (గ్రామోత్సవం) ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకుని కృపకుపాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో వీరేశ్, కాళిదాసు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎస్పీకిపుష్పగుచ్ఛంఅం దజేస్తున్న డీటీవో మానస

డీటీవోగా మానస

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 19 : వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారిగా మానస సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా వనపర్తి డీటీవోగా ఆమె బాధ్యతలు చేపట్టారు. సోమవారం మర్యాదపూర్వకంగా ఎస్పీ రక్షితా కృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

వితంతువుపై లైంగిక దాడి

అమరచింత, ఫిబ్రవరి 19 : వితంతువుపై యువకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఈర్లదిన్నెకు చెందిన శివ మండలంలోని మరో గ్రామానికి చెందిన వితంతువుపై లైంగికదాడికి పాల్పడిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

నేటినుంచి బ్రహ్మోత్సవాలు

కొత్తకోట, ఫిబ్రవరి 19 : కొత్తకోటలోని వెంకటగిరి క్షేత్రంలో వెలిసిన భూలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 20న అంకురార్పణ, వాస్తుపూజ, అంకుర హోమం, 21న ధ్వజరోహణ, దేవిపూజ, దేవతాహ్వానం, బలిహరణం, 22న మాగశుద్ధ త్రయోదశిన భూలక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 23న కుంకుమార్చన, పల్లకీ సేవ, 24న మూలమంత్ర హోమం, బలిహరణం, రథోత్సవం ఉంటుందన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

భయాపదిన్నెపా ఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

అయిజ, ఫిబ్రవరి 19: పదో తరగతి విద్యార్థులు లక్ష్యంతో చదివి వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల నోడల్ అధికారి రాములు సూచించారు. సోమవారం మండలంలోని యాపదిన్నె ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్ఎం, ఉపాధ్యాయుల చక్కటి బోధనతో 2015-16 ఏడాదిలో పది పాసైన లింగన్న, రామచంద్ర కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలు సంపాదించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఫకీరన్న, లింగారెడ్డి, సురేశ్, బాబు, ప్రభాకర్, సాజిదాబేగం, కృష్ణ, శివయ్య, హరీశ్, ఆనంద్‌రాజు, సద్దాం హుస్సేన్, భీముడు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతిశి వాజీ జయంతి

నెట్‌వర్క్‌నమస్తే తెలంగాణ, ఫిబ్రవరి 19 : మరాఠా యోధుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాలతోపాటు మండల కేంద్రం, మండలంలోని ఆయా గ్రామాల్లో శివాజీ యువజన నాయకులు, ఛత్రపతి శివాజీ యూత్, హిందువాహిని సభ్యులు , ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు , యువకులు ఆయా గ్రామాల్లోని శివాజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో హిందువాహిని, అరెకటిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి మొగలులను గడగడలాడించిన యోధుడు శివాజీ అని, ఆయన పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భారతీయ హిందూ సనాతన, జవసత్వాలను నేటితరానికి అందించిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. స్థానిక నాయకులతో పాటు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెబ్బేరులో ఛత్రపతి శివాజీవిగ్రహాన్నిఆ విష్కరిస్తున్న నాయకులు

శాంతినగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరులో శివాజీ విగ్రహం వద్దని వాళులర్పిస్తున్నయువ కులు

రాజోళిలోని శివాజీ విగ్రహం వద్ద జైశ